513028601

# ప్రబోధ 5

'తస్మైనమః కర్మణే' యిదిఉపనిషద్ వాక్యము. ఎవరికి నమస్కారము చేసినా, ఎవరికి నమస్కారము చేయకపోయినా మనము చేసే కర్మలకు మాత్రము నమస్కారము చెయ్యాలి. కారణ మేమనగా మానవుని యొక్క జీవితమంతయు కర్మపైనే ఆధారపడి వున్నది. భాగవతము నందు కూడను

కర్మమున పుట్టు జీవుడు
కర్మమునందె వృద్ధి పొంది కర్మమున చనున్
కర్మమె నరునకు దైవము
కర్మమె సుఖదుఃఖములకు కారణ మిలలోన్.

కనుక మనము చేయు ప్రతి కర్మకు ప్రప్రథమముగా నమస్కరించి 'ఓ కర్మా! నా చేత ఉత్తమమైన కర్మలు, ఉపకారమైన కర్మలు, ధర్మరహితమైన కర్మలు కాకుండా, పవిత్రమైన కర్మలు నాచేత చేయించమని కర్మకు మొట్టమొదట మనము నమస్కరించాలి.

ఈ కర్మచేతనే దైవసన్నిధిని కూడను మనము పొందుటకు అవకాశమున్నది. మానవుడు ఉత్తమ స్థితి పొందుటకుగాని, అధమస్థితికి దిగజారుటగాని కర్మలే కారణము. కర్మయే మానవునకు జన్మనందించుచున్నది. ఎట్టి కర్మలనాచరింతుమో అట్టి జన్మలను పొందుతాము. ఎట్టి స్థానమును మనము పొందుదుమో అట్టి ఫలితాన్నే మనము అనుభవిస్తాము. కనుక సత్సంగమునకుగాని, దుస్సంగమునకుగాని, సద్గుణములకుగాని, దుర్గుణములకుగాని మన కర్మలే మూలకారణము. పామును చూచిన ప్రతిమానవుడు కూడను చంపుటకో లేక పట్టి వేరే దూరప్రదేశములకు పంపివేయుటమో చేస్తాడు. పాము అంటే మానవుడు భయపడతాడు. అది విషపురుగు అని దానిని తుచ్ఛముగా చూస్తాడు. కాని అదే పాము ఈశ్వరుని ఆభరణముగా యేర్పడినప్పుడు ఆ పామునకే మనము నమస్కరిస్తాము. ఎలుకను చూచినప్పుడు మనము పిల్లిని పెంచి వాటిని పట్టించటమో, లేక వాటిని చంపటానికో ప్రయత్నిస్తాము. కానీ అదే ఎలుకే విఘ్నేశ్వరుని వాహనముగా నిల్చినప్పుడు దానిని మనము పూజిస్తాము, గౌరవిస్తాము. ఒకరాయి బజారులో పడినప్పుడు దానిని తుచ్ఛముగా చూడటమో, ప్రక్కకు నెట్టటము జరుగుతూ వుంటాయి. కాని అదే రాతిని శిల్పి చక్కని రూపముగా తీర్చిదిద్దినప్పుడు ఆ రాయి దేవాలయములో ప్రతిష్ఠింపబడి షోడశోపచారములను అందుకుంటుంది. ఇదియే సత్సంగము యొక్క ప్రభావము. మంచి వారితో చేరినప్పుడు మంచి ఉన్నతస్థాయినే

5130286O2

అందుకుంటాము. మనము సత్సంగమును పొందినప్పుడు ఉన్నతస్థాయినే అందుకుంటాము. పవిత్ర ఫలితములను అందుకుంటాము. లోకోద్ధారమైన అగ్నిని హోమగుండములో వేసినప్పుడు దానిని పూజించటము, దానికి ఆహుతి చేయటము చేస్తాము. ఇదే అగ్ని యినుముతో చేరినప్పుడు సుత్తిదెబ్బలను తింటుంది. వంట చేయునది అగ్నియే. ప్రకాశమునందించి, చీకటిని దూరము చేసి మానవునకు సహాయము చేయునది అగ్నియే. కాని శ్మశానమునందు మనిషిని కాల్చివేయునది అగ్నియే. స్థానమునుబట్టి దానియొక్క అర్హత చేరుతుంటాది. ఒకకడవడు నీళ్లలో విషము వేస్తే నీళ్లు కూడను విషముగా మారిపోతాయి. ఒకపెద్దపాత్రలోపల క్షీరమును వేసి అందులో ఒక చుక్క విషము వేస్తే క్షీరమంతా విషముగా మారిపోతుంది. ఇది దుస్సంగముయొక్క ప్రభావము. దుస్సంగములో చేరినప్పుడు ఎంతమంచితనము వుండినప్పటికిని దానిని దుర్వినియోగపరచుకుంటాము. ఎంత హీనస్థితిలో వుండినప్పటికిని మనము సత్సంగాన్ని చేరితే మనము సత్కీర్తిని పొందుతాము. దానిని పురస్కరించుకొనే

సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వమ్
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం నిశ్చలతత్త్వే జీవన్ముక్తి.

సత్సంగము పిల్లలకు చాలా అవసరము.

భగవంతుడైనప్పటికిని మీకు ఉపకారము చేయుటానికిగాని లేక సహాయము చేయుటానికిగాని, లోడ్పడటానికిగాని లేక రక్షించటానికిగాని మీరు చేసిన కర్మలు కొంత దృష్టియందుంచుకుంటాడు. ఏకించిత్తైనా నీవు మంచి చేయక భగవంతుడు నీకు గొప్ప మంచిని అందించలేడు. కుచేలుడైనా పిడికెడు అటుకులైనా సరే కృష్ణునకు అర్పించినప్పుడే అతనికి భోగభాగ్యాలందించాడు. పత్రమో, పుష్పమో, ఫలమో, తోయమో ఏదైనా ఒక చిన్నదానినైనా సరే మనము భగవంతునికి అర్పించినప్పుడే

[illegible]

...వో దానికి అనేకరెట్లు అధికముగా భగవంతుడు నీకు తిరిగి అందిస్తుంటాడు. ...ము ఏది చేసినా చేయకపోయినా దినమునకు ఒకపర్యాయమైనా భగవంతు...యాన్ని, నీ మనస్సును, నీ భావములు, నీప్రేమ తత్త్వాన్ని అందించటానికి ...చటం అత్యవసరము.

ద్రౌపది చాలా భక్తురాలు. కృష్ణునికి సమీపస్తురాలైన సోదరి. నిరం...,కృష్ణా అనేనామము ...నే ఆమె నాలుకపైన నాట్యమాడించేది. ఇలాంటి పెద్ద... ...సభయందు పరాభవం జరిగింది. అలాంటి సమయమునందు కూడను

513028603

ఆమె కృష్ణుడినే ప్రార్థించింది. హే ద్వారకావాసా! హే బృందావన విహారీ! అని యనేక విధములుగా అతనిని స్తుతించింది. కాని ఎన్ని పర్యాయములు ప్రార్థించినప్పటికీ కృష్ణుడు అనుగ్రహించలేదు. దర్శనమివ్వలేదు. ఈ మహాసభయందు నన్ను పరాభవము చేయుటము నీవున్నాయుమా? నేను నీ సోదరినైనప్పటికీ నన్ను యిలాంటి అపకీర్తిపాలు చేయటం నీకు సమ్మతమా? అని అనేక విధములుగా ప్రశ్నించింది. ఆమె ప్రార్థనను వింటున్నాడు కృష్ణుడు. కాని ఆమె కీసమయమునందు చీరలనందించటానికి తగిన ఉపకారము దీనికి పూర్వమేమైనా చేసిందా అని యోచిస్తున్నాడు కృష్ణుడు. ఆ సందర్భమునకు తగిన పని పూర్వము యేదైనా చేసి వుంటేనే ఆ సందర్భములో కృష్ణుడు కూడా ఆదుకుంటాడు. కాని యోచించాడు. ఒక చక్కని అవకాశము అతని హృదయములో చేరింది. మన భారతదేశములో సంక్రాంతి పండుగ చేసుకోటం యావద్భారతీయులకు సహజమైనది. ఈ సంక్రాంతి దినమునందు చెఱుకు నమలటం, నువ్వులు, బియ్యము యిలాంటి వంటా మనము భుజించటము, పంచభక్ష్యపరమాన్నములతో, నూతనముగా మనగృహమును చేరిన ధాన్యమును మనము అనుభవించటము జరుగుతూ వుంటుంది. అప్పుడు యీ సంక్రాంతి సాయంకాలమందు రుక్మిణి, సత్యభామ, జాంబవతి, గోపికలు, ద్రౌపది అందరూ చేరి కృష్ణునితో ఆడుకుంటున్న సమయములో కృష్ణుడు చెఱుకు తినటానికి ప్రయత్నించాడు.

ఏదో ఒక కారణములేక కార్యము జరుగదు. భగవంతుడు ఏది చేసినప్పటికినీ కొన్ని కారణములను లక్ష్యమునందుంచుకొనే చేస్తుంటాడు. భగవంతునికి యేవిధమైన అలక్ష్యం కూడను లేదు. చాలా జాగ్రత్తగా వుంటాడు. అయినా తాను చెఱకు తినే సమయంలో ఆ చెఱుకు ముక్క ఒకటి చిటికిన వేలు కోసుకొని రక్తం కారటం ప్రారంభించింది. ఇది కృష్ణుని యొక్క అలక్ష్యం కాదు. ఏదో ఒక కారణాన్ని మనసునందుంచుకొని యీ విధమైన కర్మను ఆచరించాడు. కృష్ణుని రక్తము చుక్కలు చుక్కలు క్రిందికి రాలిపోతుంది. రుక్మిణి చెలికత్తెను పంపించింది యింటికి. ఏమైనా వస్త్రాలు తీసుకురమ్మని. సత్యభామ యింకేదైనా తెప్పించటానికని చెలికత్తెల వెంట తిరుగుతూ వుంది. గోపికలు ఒకరినొకరు చూచుకొని యేమి చెయ్యాలో తోచక స్తంభించిపోయారు. అది సంక్రాంతి పర్వదినము. ద్రౌపతి కూడను నూతన వస్త్రాలు ధరించినది. ఆమె తన చీరను చించింది. కొంచెము తీసి కృష్ణుని చిటికిన వేలికి చుట్టింది. రుక్మిణికి యిలాంటి యోచన యేమాత్రం చేరలేదు. గోపికలకు కూడను యీ విధమైన ఆలోచన యేమాత్రం తట్టలేదు. కృష్ణుడే ప్రాణసమానముగా భావిం

513028604

చినది ద్రౌపది కనుక తనయొక్క డ్రస్సును కూడ లక్ష్యము చేయక తనయొక్క నూతన వస్త్రాన్ని చించి కృష్ణుని వేలికి చుట్టింది. ఈ త్యాగమే కృష్ణుని హృదయాన్ని సోకింది. ఆనాడు కృష్ణుని వేలికి చుట్టిన చీరముక్కనే ఒక తూరి అక్షయము అన్నాడు. అది అన్ని చీరలుగా వచ్చేసింది ద్రౌపదికి. అదియే ఆమెను ఆ మహాసభలో రక్షించింది. కనుకనే యీ ద్రౌపదికి జరిగిన పరాభవమునకు సరైన ఆధారము ఆమె భగవంతునికి చేసిన త్యాగమే. ఆ త్యాగమే చేయకుండిన కృష్ణుడు యీనాడు యీ విధమైన పరాభవము నుండి రక్షించియే వుండడు.

అదేవిధముగనే ఏ మానవునికైనా కష్టములందు, దుఃఖములందు, విచారములందు భగవంతుడు తోడ్పడవలెనన్న దానికి తగిన చిన్న చిన్న వుపకారములైన, చిన్న పవిత్ర కార్యములైనా మనము చేసియే వుండాలి. కనుక పరోపకారములందుగాని, పవిత్రమైన చర్యలందుగాని మానవుడు భగవంతుని సత్కర్మల చేత సదాచారముల చేత అతనిని సేవించాలి అని ఒక సాధనను భారతీయులు అందిస్తూ వచ్చారు. ఈనాడు సత్కర్మలే మనము చేయకుండిన మనకు సరైన సమయములో భగవంతుడు ఆదుకొనలేడు. ఈనాడు నీవు చేసిన కర్మలే భవిష్యత్తుకు ఆధారముగా నిలుస్తుంటాయి. కనుక భవిష్యత్తులో మంచి ఫలములు మనము అందుకోవలెనన్న యీ వర్తమానములో మనం మంచి విత్తులను నాటుకోవాలి. కనుక మీరు చేసిన మంచి కర్మలో లేక చెడ్డ కర్మలో మీకు భవిష్యత్తులో చెడ్డ ఫలితంగానో, మంచి ఫలితముగానో అందిస్తూ వుంటాయి. దీనిని ఆధారము చేసుకొనియే ఉపనిషత్తులు కర్మకు నమస్కారము చేతము తస్మైనమః కర్మణే అని హెచ్చరించాయి.

కనుక మనము ఎలాంటి సమయములోగాని మంచి పదములు వుపయోగపెట్టాలి. ఎవరిని బాధించే పదములు మనము వుపయోగించరాదు. ఒకరికి ఏదైనా తగిలితే ఒక డాక్టరును ఆశ్రయించినప్పుడు దానికి bandage కట్టి, మెడిసిన్ వేసి దానిని మనము నయము చేసుకోవచ్చు. కాని మాటతో గాయపడిన హృదయాన్ని యెవ్వరు కూడను మాన్పలేరు. కనుక యితర హృదయాలను బాధించే పదములు మనము యే మాత్రం కూడను వుపయోగించరాదు. ఇతరుల యొక్క మాటలు నిన్ను బాధించినప్పటికి నీవు దానిని సహించుకొనుటకు తగిన ప్రయత్నం చేయాలి కాని ఆ బాధను నీవు కూడా బాధించేటట్లు మాట్లాడినప్పుడు నీవు మాత్రం మంచివాడెట్లా అవుతావు. నీవు అతనితో పాటు సమానమవుతావు. కనుకనే భీష్ముడు చెప్పాడు 'ధర్మజా! సూటియైన కత్తితో నరికి వేసిన మొక్క అయినా లేక చెట్టైనా తిరిగి చిగురుస్తుంది. కాని మాటతో

513028605.

విరిగిన మనసు యికతిరిగి చిగురించలేదు. మాటతో విరిగిన మనసు వల్ల తిరిగి యే కార్యము నీవు సాధించలేవు. కనుక మాటను మంచిగా వుపయోగించుకో. యోచించి నీవు ఆపదమును యితరులను వుపయోగించు. ఎందుకంటె ఏపదమును నీవు వుపయోగిస్తావో తిరిగి ఏనాడైనా ఆపదము తత్ఫలితంగా నీకు చేకూరుతుంది.

అదేవిధముగనే ఏపని మనం చేసినప్పటికి యోచించి Is it good or bad మంచిదా కాదా? ఉపయోగకరమైనదా లేక నిరుపయోగకరమైనదా! ఇతరులను అపకారము చేస్తుందా లేక వుపకారము చేస్తుందా అనేటువంటిది యోచించి నీవు ఆకర్మలో ప్రవేశించు. విద్యార్థులు మొదటగా మాటలు కర్మకు తగిన రీతిగా వుపయోగించుకునేందుకు తగిన ప్రయత్నం చేయాలి.

ఏ యొక్క ఆటలలోనైనా నీవు ప్రైజులు సాధించనూ వచ్చు సాధించక పోవనూ వచ్చు. అనేక విధములైన ఆటలుంటాయి. ఈ అన్నింటి యందు కూడను ఫస్టుప్రైజు రావచ్చును లేక యింకా దానికి అధికమైనటువంటిది కూడను పొందవచ్చును. కాని యిందులో నీవు గెల్చినా, గెల్చక పోయినా పెద్ద జరిగే లోపమేమీ లేదు. నీకు జరిగిపోయేదేమిలేదు. ఏదో కప్పు రావచ్చును లేక ఒక పెన్నుదొరకవచ్చును. కాని అవన్నీ కూడను చెదిరి పోవచ్చును లేక అవన్నీ కూడను కొంతవరకు చెడిపోవచ్చును. కాని ఒక్క గేములో మాత్రము మీరు ఒక్కటి మాత్రం సాధించవలసి వస్తుంది. అదే Game of Love. ఈ గేములో మీరు తగిన వుత్తీర్ణులైన మీ జీవితమంతా అది చెడిపోనటువంటిది. అది ఏమాత్రము మార్పుచెందనటువంటిది.

అదే దైవము యొక్క ప్రేమను సాధించాలి. కనుక మీరు చేసే ప్రతిపనికూడను దైవప్రేమకు చెందినదా కాదా అని విచారించి ఆపనిలో మీరు ప్రవేశించాలి. Sathya Sai Institute లో చదివే పిల్లలందరు చక్కని ప్రేమతత్వాన్ని గుర్తించాలి. ఎవ్వరిని మనము ద్వేషించరాదు. ఎలాంటి టైములో కూడను మీరు కొన్ని కష్టపడేటువంటి పదములు వుపయోగపెట్టరాదు. నా జీవితములో నేను పరులను బాధించక, పరులను హింసించక, పరులను నొప్పించక నేను యే విధముగా నొప్పిపడక దైవానుగ్రహాన్ని పొందటానికి, దైవప్రేమను పొందటానికి తగిన కర్మలు నాచేత చేయించమని ఒక్కొక్కరి కర్మకు నమస్కారము చేస్తూ కర్మాధికారియైన దైవానికి నమస్కారము చేసి మీరు యీ కర్మలలో ప్రవేశించాలి.

కర్మచేయుటయే నీ అధికారముగాని ఫలితము నీది కాదు. అది అతని యిష్టము. ఫలము తప్పక వస్తుంది. మనము యేమి చేస్తున్నామో అది యీనాడు కాక పోయినా

513028606

రేపైనా మనము అందుకోటానికి సిద్ధముగా వుండాలి. కనుకనే భగవద్గీతయందు కూడను కర్మణ్యేవాధికారస్తే నీకు కర్మ చేయుటానికి అధికారము వుంటుండాది. ఫలితము నీ చేతిలో లేదు. ఆ కర్మలు కూడను ఉత్తమమైన కర్మలుగా పవిత్రమైన కర్మలుగా పారమార్థమైన రీతిగా, పరులకు ఉపకారమైన రీతిగా కర్మలు ఆచరించాలి. కనుక పిల్లలందరు కూడను ముఖ్యముగా హృదయములోనుంచుకోవలసినది. ప్రతి దానికి కూడను Reaction, Reflection, Resound వుంది అనే విశ్వాసాన్ని దృఢము చేసుకోవాలి. తాత్కాలికంగా నీకు దాని ఫలితము లేకుండా పోవచ్చును, కనుపించకుండా వుండవచ్చు. కాని భవిష్యత్తులో తప్పక అనుభవించవలసివస్తుంది. కనుక వర్తమానములోనే మనము అతి జాగ్రత్తగా కర్మలు ఆచరించాలి. ఎప్పటికైనా నిద్రరూపములో మీ హృదయములో దాచుకొనే వుంటాను. ఎప్పుడో సంక్రాంతి దినము కృష్ణునికి అందించిన చీర యొక్క ఫలితము యీ దుర్యోధన దుశ్శాసనాదులు పరాభవము చేసిన సమయములోపల ద్రౌపతికి రావటానికి దీనికి యేమిటి సంబంధము వుంది. కనుక కృష్ణుని యొక్క హృదయములో పాతుకొని పోయినది అది. కనుక ప్రతి యొక్క పని కూడను భగవంతుని హృదయములో మీకు కనిపించినా కనుపించక పోయినా అతని హృదయములో దాగుకొని వుంటాయి. ఎండాకాలములోపల నదిలోపల యే మొక్కలు మనకు కనుపించవు. పచ్చటి ప్రదేశము మనకు కన్పించదు. ఎక్కడ చూచినా ఎడారిగా వుంటుంది. కాని రెండవ దినము వర్షము కురిసిన మూడవ దినము పచ్చని గడ్డి పైకి వస్తుంది. ఇంతకు పూర్వము లేని పచ్చ గడ్డి యీనాడు ఎట్లా వచ్చిందనుకుంటే యీనాడు ప్రతి మొలక కూడ భూమిలో వుంటున్నాది. ఏ విధముగా, విత్తన రూపములో వుంటున్నాది. వర్షము వచ్చినంతనే మొక్కరూపంలో బయటికి వచ్చింది. అదే విధముగా నీ నిత్య జీవితములో ఏ కష్టములు, ఏ సుఖములు, ఏ బాధలు లేకుండా వుండినట్లుగా కన్పించవచ్చును. కాని నీవు చేసినవన్నీ యీ లోపల వుంటుంటాయి. ఏనాడు ఆ యొక్క సమయం ఏర్పడుతుందో ఆ సమయ సందర్భాలను పురస్కరించుకొని కాల కర్మ కారణ కర్తవ్యాన్ని పురస్కరించుకొని అవి బయటకి వస్తుంటాయి. కనుక విద్యార్థులంతా కూడను జాగ్రత్తగా ఆదర్శమూర్తులుగా మీరు తయారుకావాలి.

ముఖ్యముగా మీరు దైవాన్ని పొందాలనుకుంటే

See no evil

Think no evil

Hear no evil

Do no evil

See what is good

513028607

Hear what is good
Do what is good
This is the way to reach GOD.

చెడ్డను తలచకుండా, చెడ్డను చూడకుండా, చెడ్డను ఏమాత్రం మీరు వినకుండా వుండండి. అదే దైవత్వాన్ని పొందటానికి చక్కని ఆదర్శము. ఈ విధమైన గుణములను మీరు పెంచుకొని పవిత్రమైన, సున్నితమైన, నిశ్చలమైన, నిస్వార్థమైన మీ భావాలను చక్కని ఆదర్శవంతమైన భావాలుగా యితరులకు అందించి మీరును అనుభవించి చక్కని సత్కీర్తిని పొందుతారని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ యీ గేమ్‌లో మాత్రం మీరు ఫస్ట్ ప్రైజ్ ను అందుకోవాలని నేను ఆశిస్తున్నాను.